since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : మంఖాల దాసు

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

తెలంగాణ శుక్రవారం, 24 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 168 పేజీలు 09 వెల : 6/-



## గ్రామీణ రోడ్లకు

## రూ.2,773 కోట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పల్లెల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల కోసం గ్రామీణప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి తాజాగా రూ.2,773 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ప్రగతిభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి మంత్రి సీతక్క సత్కరించారు. గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే రూ. 2682.95కోట్లు మంజూరు చేశామని, ప్రస్తుతం మంజూరైన నిధులతో గ్రామాలు, తండాలు, గూడేల్లో బీటీ రోడ్లు, ఎస్సీ కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపడతామని మంత్రి పేర్కొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల కోసం రూ.1,419 కోట్లు, పీఎం జన్‌మన్ నిధులతోపాటు రాష్ట్ర వాటాకింద విడుదల చేసిన రూ.66కోట్లతో 25 ఆదివాసీ గుడాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ దృష్ట్యా పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులకు వాహన సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. పనుల పర్యవేక్షణలో కీలకంగా పనిచేసే 237 మంది ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఎస్ఈలకు ప్రతినెల రూ.33వేల చొప్పున అద్దె చెల్లించేలా రూ.5కోట్లు మంజూరు చేసినట్లు సీతక్క తెలిపారు. ఇదిలా ఉండగా.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఆన్‌లైన్ గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు సంబంధిత విభాగాలు తెలిపాయి.

## దావోస్ రూ.1,78,950 కోట్లు

- కొత్త ఒప్పందాలతో 49,500 ఉద్యోగాలు
- 20 సంస్థలతో ప్రభుత్వం ఎంవోయూ
- గతేడాదితో పోలిస్తే నాలుగు రెట్లు
- అమెజాన్ రూ.60 వేల కోట్ల పెట్టుబడి
- రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూలు చేసుకున్న కంపెనీలు
- భారీ మొత్తంలో పెట్టుబడుల పట్ల సీఎం రేవంత్ హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో రాష్ట్రానికి మొత్తం రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గురువారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ.లక్ష కోట్లకుపైగా పెట్టుబడులు వెల్లువెత్తాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఆహారం, సేవల రంగం, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించి మొత్తం 20 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. ప్రపంచ దిగ్గజ కంపెనీ అమెజాన్ రూ.60వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు బృందం అమెజాన్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకెల్‌తో జరిగిన చర్చల అనంతరం కంపెనీ తన పెట్టుబడిని ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో డేటా సెంటర్లను ఆ కంపెనీ విస్తరించనుంది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈ సారి నాలుగు రెట్లకు మించి పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 49,500 ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించింది.

### పెట్టుబడుల వెల్లువ పట్ల సీఎం హర్షం

అమెజాన్, సన్ పెట్రో కెమికల్స్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. అమెజాన్ రూ.60,000కోట్లు, సన్‌పెట్రో కెమికల్ రూ.45,500 కోట్లు పెట్టుబడి పెట్టాయని తెలిపారు. రెండు కంపెనీలే ఏకంగా రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడి పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పట్ల నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార వృద్ధికి ముందుకు రావడాన్ని వారు స్వాగతించారు. ఐటీ, పెట్రో, విద్యుత్, ఆహార తదితర అన్ని రంగాల్లో అపార అనుభవమున్న ప్రపంచ దిగ్గజ కంపెనీలకు తెలంగాణ వ్యాపార దిక్సూచిగా మారిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.

## మహాకుంభమేళా..

### 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్ :** మహాకుంభమేళాలో గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. మకరసంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది సంగమంలో స్నానాలు ఆచరించారు. 1.7 కోట్ల మంది పౌష్ పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో పండగల వేళలో స్నానాల ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమలులో ఉండవు. అయితే ఈసారి కుంభమేళాకు 45 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా. ఇప్పటివరకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చినట్టు తెలుస్తోంది.



### రైతన్నలు, చేనేతన్నలకు పెద్దపీట వేసి ఆదుకోవడమే

## కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..




## ఆరురోజులైనా.. ఆధారాల్లేవు

- సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌ను తలపిస్తున్న మీర్‌పేట వెంకటమాధవి హత్య కేసు
- శాస్త్రీయ ఆధారాలు సేకరించడంలో పోలీసులు విఫలం
- హత్యోదంతంలో సమాధానాలు దొరకని ప్రశ్నలు ఎన్నో

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాచకొండ కమీషనరేట్, మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగుచూసిన వెంకట మాధవి అతికిరాతకంగా నరికి చంపిన భర్త ఆమె శవాన్ని చిన్నచిన్న ముక్కలుగా నరికి ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికించి చెరువులో కలిపిన కేసు ఒక హైఓల్టేజి సస్పెన్స్ క్రైం థ్రిల్లర్ సినిమాను తలపిస్తుంది.కేసుకు సంబంధించి దర్యాప్తు ముందుకు సాగుతున్న క్రమంలో పోలీసులు తమ తలలు పట్టుకునే స్థాయిలో ట్విస్టుల మీద ట్విస్టులు ఉత్పన్నం అవుతున్నాయి.దీంతో ఈ నేర కథనంలో తరువాత దృశ్యం ఏమై ఉంటుంది..?అని తెలుసుకోవాలన్న ఆతృత ప్రతిఒక్కరిలో తారాస్థాయికి చేరుకుంటుంది. పోలీసులు నిందితుడు గురుమూర్తిని అదుపులోకి తీసుకొని గత 6 రోజులుగా విచారిస్తున్నప్పటికీ ఒక్క క్లూ కూడా లభించకపోవడం గమనార్హం.

**శాస్త్రీయ ఆధారాల కోసం పోలీసుల అన్వేషణ :** జిల్లెలగూడలోని న్యూవెంకటేశ్వరనగర్‌కాలనీలో గల గురుమూర్తి ఇంటి బయట గల సిసికెమోరాల్లో ఈనెల 16వ తేదీ భార్య,భర్తలు ఇద్దరు కలిసి ఇంట్లోకి వెళ్లిన దృశ్యాలు మాత్రమే రికార్డు అయ్యాయి. అయితే తిరిగి వెంకటమాధవి ఇంటి నుండి బయటకు వచ్చిన దృశ్యాలు రికార్డు కాకపోవడంతో గురుమూర్తిని అదేరోజు పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.కాగా మొదట్లో తన భార్యను తానే ఎందుకు చంపుతానంటూ బుకాయించిన గురుమూర్తి%ౌ%.పోలీసులు తమదైనశైలిలో విచారించగా వెంకట మాధవిని తానే హత్యచేసినట్లుగా గురుమూర్తి చేసిన నేరాన్ని పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నట్లు కొన్ని వార్తలు బయటకు వచ్చాయి.కాగా ఈ వార్తను పోలీసు అధికారులు ఎవరు అధికారికంగా ధృవీకరించకపోయినప్పటికీ భార్యను హతమార్చడంతో పాటు ఆమె శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన నట్లు తెలుస్తోంది. అయితే గురుమూర్తి ఉపయోగించిన ఆయుధాలు, శరీర భాగాలను ఉడికించేందుకు వినియోగించిన ప్రెషర్ కుక్కర్,రక్తం మరకల ఆనవాళ్లు లభించకుండా,శరీర భాగాలను ఉడికించే క్రమంలో దుర్వాసన వ్యాపించకుండా గురుమూర్తి తీసుకున్న జాగ్రత్తలపై ఆరా తీస్తున్నారు. వీటితోపాటు సంద చెరువులో వెంకట మాధవి శరీర భాగాల అవశేషాలను




### హామీలపై సర్కార్‌ను

## ప్రశ్నించండి

### కాంగ్రెస్ అన్యాయాలను నిలదీయండి..

### ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

## తిరోగమన దిశలో రాష్ట్రం

### కాంగ్రెస్ మోసపూరిత హామీలకు అంతే లేదు : కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ : తెలంగాణను అన్ని రంగాలలో తిరోగమన దిశలో నడిపించాలని కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని పని చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు, వ్యాపారులు ఎవరూ సంతృప్తికరంగా లేరని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ అరకొరగానే అమలు చేస్తున్నారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చేయట్లేదని, యువతకు రూ.4 వేల నిరుద్యోగ భృతిని ఇవ్వట్లేదని, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయట్లేదని పేర్కొన్నారు. దళితులకు ఇస్తామన్న రూ. 12 లక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మరిచిపోయిందని, ఆటో డ్రైవర్లు మొదలుకొని గీత కార్మికుల వరకూ కార్మికులకు ఇస్తామన్న భరోసాను ఇవ్వబోదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు అంతే లేదని గురువారం ఎక్స్ వేదికగా కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతూ వ్యాపారాలకు అనువైన వాతావరణాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-01-2025
2

## సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం**

పిట్లం మండలంలోని పలు గ్రామాలలో నిర్మించిన నూతన సొసైటీ భవనాలను గురువారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది మండల కేంద్రంతో పాటు తిమ్మానగర్, రాంపూర్ , కారేగాం గ్రామాలలో నిర్మించిన నూతన సొసైటీ భవనాలను ప్రారంభించారు తిమ్మా నగర్ గ్రామంలోని ప్రసిద్ధి చెందిన వర సిద్ధి వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీల ద్వారా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు అంతేకాకుండా సన్నాళ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు . అనంతరం పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు హాజరయ్యారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా



చూడాలని అధికారులకు సూచించారు ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా అధైర్య పడవద్దని అన్నారు జాబితాలో పేరు రాని వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడమే తమ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ



సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి గారు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి గారు,మరియు పిఏసిఎస్ చైర్మన్లు ఒంటరి శపథం రెడ్డి, ముస్కుల సాయి రెడ్డి, గుండ వెంకట్రాంరెడ్డి మరియు వైస్ చైర్మన్, డైరెక్టర్లు స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు..

## బోర్లం గ్రామ కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ రెడ్డిని పరామర్శించిన బాన్సువాడ శాసనసభ్యులు పోచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

కొద్ది రోజుల క్రితం బైక్ స్కిడ్ అయి పడి భుజంకు సంబంధించిన బోన్ విరగడం జరిగింది నిజాంబాద్ అంకం హాస్పిటల్ లో ఆపరేషన్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఇంటికి వచ్చి విద్యాసాగర్ రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిష్టా రెడ్డి ,నేర్రె నర్సింలు, కే .శ్రీనివాస్ రెడ్డి, పి. పర్వా రెడ్డి,రాజేశ్వర్ గౌడ్, గోపన్ సాయిలు,సయ్యద్ జలీల్, కారోబార్ సాయిరెడ్డి ,మన్నె చిన్న సాయిలు, మమ్మాయి కాశీరం, రమేష్, డాక్టర్ సాయిలు, సులేమాన్ ,నాగ భూషణం, జోగోళ్ళ మోహన్, సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో బాన్సువాడ పట్టణంలో 13వ, 15వ వార్డులలో వార్డుసభ పోతంగల్ మండల పరిధిలో హెగ్డోల్లి,కోటగిరి మండల పరిధిలో అడ్కాస్ పల్లి,బస్వాపూర్ గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల రాజు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈగ్రామసభలు నిర్వహించుకున్నాం. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.వాటిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడంజరుగుతుంది.గ్రామ సభ ద్వారా గ్రామంలఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్దిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్హన్మంతు బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నిజాంబాద్‌లో జరిగే రాజ్యాంగ రక్షణ సభకు బయలుదేరిన

### అల్ ఇండియా అంబేద్కర్సంఘం నాయకులు, మాలమహానాడు నాయకులు..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

భారత రాజ్యాంగ రక్షణ సభకు గాయకుడు రచయిత షాన్ రేంజర్ల రాజేష్ ,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య హాజరయ్యేసభకు గురువారం బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు, డివిజన్ మాల మహానాడు నాయకులు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రె నర్సింలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య ,కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్య క్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, మాల సంఘాల జేఏసీ కన్వీనర్ గైని ప్రవీణ్ కుమార్, బోర్లం గ్రామ మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు, బాన్సువాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం మోహన్, మాల మహానాడు నాయకులు పోతురాజు సాయిలు, దాదెకర్ సురేష్ ,కాలే పున్ దలిక్ సోను, కాంలే నాగునాథ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## బీర్కూరులో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం,సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పరాక్రమ్ దివాస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నేతాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి,విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ ఉపాధ్యక్షుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ భారతీయుల సైన్యం ఆజాద్ హిందూ ఫౌజ్-ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి, శిక్షణ ఇచ్చి, “జై హింద్“ అనే ఉత్తేజపూరితమైన నినాదాన్ని, మొట్ట మొదటి స్వాతంత్ర్య భారత ప్రభుత్వాన్ని అండమాన్ లో ఏర్పాటుచేసిన ఘనత నేతాజీది.స్వాతంత్ర్యం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు”అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు.ఈకార్యక్రమంలో గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ శివకుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ భాజపా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన వీరుడు స్వాతంత్ర సమరయోధుడు ,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సమయంలో ప్రజల ఉద్దేశించి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలను ఉ ద్దేశించి మాట్లాడుతూ మీరు రక్తాన్ని దారపోయండి.. మీకు స్వాతంత్రాన్ని ఇస్తానని ఆయన అన్నారు.భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్, సాయిలు, కొనాల గంగారెడ్డి ,శ్యామల శ్రీకాంత్, అశ్విన్, కొండని గంగారాం, విశాల్, సాయి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## 14 వార్డులో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ నాయకులు..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని 14వవార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో భాగంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాల అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలేఖ్, స్థానిక వార్డు కౌన్సిలర్ నార్ల నంద కిషోర్, పట్టణ మైనారిటీ కార్యదర్శి యండి. దావూద్, నాయకులు అబ్దుల్ ఖాదర్, షహాబ్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ తుల శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ బాలరాజ్, రికార్డ్ అసిస్టెంట్ కిరణ్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## 25న నిర్వహించే మంద కృష్ణమాదిగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మార్పీఎస్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

లక్షల డప్పులు లు వేల గొంతులు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునందుకే ఎమ్మార్పీ అధినేత శ్రీ మందకృష్ణ మాదిగ వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని డిసెంబర్ 7న ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ పై ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గరుగల్ల బాలరాజు మాదిగ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 25న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వేల గొంతులు లక్ష డప్పుల సన్నాహక సదస్సు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగా వస్తున్నారు. దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యం చేయాలని సూచించారు. లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక మాదిగ భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ విలేఖర్ల సమావేశంలో బాన్సువాడ మండల కన్వీనర్ గంగాధర్ ,కోకన్వీనర్ సాయిలు,ఎమ్మెస్ ఎఫ్ నాయకులు శేఖర్,ఎమ్మార్పీఎస్ నాయకులు జి. సాయిలు,మేస్త్రి హనుమాన్లు,సాయిలు,కాశీరాం,మొగులయ్య,సాయిలు,పవన్,పాల్గొన్నారు.



## బీసీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడలో బీసీ సంగం క్యాలెండర్ను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బాన్సువాడ నియోజ కవర్గ ఇన్చార్జ్ గొంట్యాల బాలకృష్ణ , బాన్సువాడ డివిజన్ యూత్ ఇంచార్జ్ భూషణం , యోగి హన్మాండ్లు, అన్వార్, సాత్విక్, పాల్గొన్నారు. బీసీలకు అన్నివేళలా అండగా ఉంటున్న జాతీయ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఆర్ కృష్ణయ్య కి, రాష్ట్ర లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు కామిని సుదర్శన్కి ,జిల్లా బీసీ అధ్యక్షులుశంకర్కిహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాన్సువాడ బారాస ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

భారత రాష్ట్ర సమితి పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ.సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు స్వాతంత్ర దినోత్సవ సమయంలో ప్రజల ఉద్దేశించి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు రక్తాన్ని దారపోయండి.. మీకు స్వాతంత్రాన్ని ఇస్తానని ఆయన అన్నారు భారతదేశంలో ఉ న్న ప్రతి ఒక్క యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని బారాస నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో బారాస నియోజకవర్గం నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్ తో పాటు నాయకులు బురిగారి మహేష్ ,చాకలి సాయిలు, గౌస్ ,ఆటో మౌలా,శివకుమార్ సూరి,తోపాటు తదితర బారాస నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/24/2025 6:24 AM Page 3

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## బిజెపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సంవిధాన్ దివస్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



భారత్ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ఖిల్లా రామ్ మందిర్ మండల అధ్యక్షుడు కోడూర్ నాగరాజు అధ్యక్షతన భారత రాజ్యాంగ సంవిధాన్ గౌరవ దివాస్ కార్యక్రమం 9వ డివిజన్ లోని సంతోష్ నగర్ ఎస్సి కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు హాజరయ్యారు . ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత్ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు జనవరి 11 నుంచి జనవరి 25 వరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తయిన అద్భుత ఘట్టాన్ని పురస్కరించుకుని.. "హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్" అనే నినాదంతో ఈరోజు మనం ఉత్సవాలు జరుపుకుంటున్నాం అన్నారు. భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రధాని మోదీ నేతృత్వంలోని బిజెపి 2015లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం 60 సంవత్సరాలు పూర్తి కావచ్చిన సందర్భంగా, 2010లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ, ప్రత్యేకమైన మరియు సంకేతాత్మకమైన "రాజ్యాంగ గౌరవ యాత్ర"ను నిర్వహించారని తెలిపారు. అవకాశం వచ్చినా ప్రతిసారీ డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని భారతీయ జనతా పార్టీ గౌరవించిందని గుర్తు చేశారు . 1990లో బిజెపి మద్దతుతో ఉన్న ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కరక్కు అత్యున్నత భారత్ రత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందన్నారు. అటల్ బిహారి వాజపేయి నాయకత్వంలో భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో 1990 ఏప్రిల్ 12న డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రతిష్ఠిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ప్రధాన ప్రదేశాలను గుర్తించి పంచతీర్థంగా అభివృద్ధి చేశారని వివరించారు. అంతేకాకుండా జన్మభూమి (మహూ, మధ్యప్రదేశ్) డాక్టర్ అంబేద్కర్ జన్మస్థలాన్ని ప్రముఖ స్మారకంగా అభివృద్ధి చేశారని, శిక్షాభూమి (లండన్) ఇది ఆయన ఉన్నత విద్యాభ్యాసం చేసిన ప్రదేశం, దీక్షాభూమి (నాగ్పూర్) ఆయన బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన ప్రదేశం, మహాపరినిర్వాణ భూమి (ఢిల్లీ) డాక్టర్ అంబేద్కర్ కన్నుమూసిన ప్రదేశం, చైత్యభూమి (ముంబై) ఇది ఆయన అంతిమ విశ్రాంతి స్థలం, పవిత్ర స్మారకంగా మార్చారని వివరించారు. మోదీ ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ పేరు మీద భీమ్ యాప్ ను ప్రారంభించిందని, ఇది సామాన్య ప్రజలు, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, విక్రేతలను ఆర్థికంగా శక్తివంతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. డాక్టర్ అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేయగా, భారతీయ జనతా పార్టీ ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందన్నారు. 2015 సెప్టెంబర్ 30న మోదీ ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ గౌరవార్థం ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల చేసిందని, బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ ప్రోత్సహించిన యూనిఫాం సివిల్ కోడ్ ని అమలు చేయడానికి బిజెపి చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ శివప్రసాద్, బుస్సాపూర్ శంకర్, అంబదాస్ రావు, సాధు సాయి వర్ధన్, వెల్డింగ్ నారాయణ, పుట్ట వీరేంధర్, మండల పదాధికరలు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, 9వ డివిజన్ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో పరాక్రమ్ దివస్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర మరవలేనిదని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి అన్నారు. లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్ క్లబ్ కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి పి. రాఘవేందర్, ప్రోగ్రామ్ చైర్మెన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు.

## బాన్సువాడ హనుమాన్ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ మహొత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదీరిన హనుమాన్ సాయి ఆలయ ప్రాంగణంలో గురువారం ప్రత్యేక పూజలతో పాటు మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ వారి ఆర్థిక సౌజన్యంతో అన్నప్రసాద వితరణమహొత్సవాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఐదుసార్లు హారతి ఇచ్చి ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు సాయంత్రం పల్లెకి సేవా భజన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో హనుమాన్ సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## రెండు పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గాల విలీన సభను జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌతం, రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ఈ నెల జనవరి 2 న ఖమ్మంలో జరిగే రెండు పి.డి.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గ విలీన సభను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ విద్యార్థి లోకాన్ని కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ద్వారక నగర్ లో నిజామాబాద్ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీలో పురు డోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడు తుందని, 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం సొంతం,రాజ్యం,పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతు తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందని,జార్జిరెడ్డి త్యాగం, జంపాల చంద్రశేఖర ప్రసాద్ అమరత్వం అమర వీరుల అంకితభావం అశేషమైన పీడిత విద్యార్థి లోకాన్ని నేటికీ కదిలిస్తూనే ఉందన్నారు. వీరి ఆశయ సాధనలో నిన్నటి వరకు విడివిడిగా కొనసాగిన రెండు సంస్థలు నేడు ఐక్యమవ్వడాన్ని అనేకమంది ప్రగతిశీల విద్యార్థి అభిమానులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు హర్షిస్తున్నారు. ఈ కలయిక పటిష్టమైన విప్లవ విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటు నందిస్తుందని ప్రకటిస్తున్నాము. పి డి ఎస్ యు తెలుగు నేల పైన అనేక ప్రతికూలమైన పరిస్థితులను ఎదు ర్కొంటూ ధైర్యంగా నిలబడుతూ ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్,తమిళనాడు,అస్సాం తదితర రాష్ట్రాలకు విస్తరించి తన కార్యచరణను మొదలు పెట్టిందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ఇదొక చారిత్రాత్మకమైన పరిణామం. ప్రగతిశీల విద్యార్థుల ఐక్యత నేడు అనివార్యంగా ముందు కోస్తుందని, ఈ చారిత్రక సందర్భంలో రెండు విప్లవ విద్యార్థి స్రవంతులు ఐక్యమవుతున్నాయన్నారు. దీని వరకే పరిమితం కాకుండా దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాలతో భవిష్యత్తులో ఐక్యమవ్వడానికి ప్రయత్నిస్తుందని, దీని ద్వారా మరింత బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తుందని, సమరశీల పోరాటాలను చేస్తుందన్నారు. ఈ ఐక్యతను విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు సాదరంగా ఆహ్వానించి జనవరి 28 ఖమ్మంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా కోశాధికారి దేవిక, నాయకులు నిఖిల్, మనోజ్, సాయి కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో హామీలపై ఎమ్మెల్యేలు నిలదీసిన జనం..

### సభకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తులను సభ నుంచి పంపించండి...

### పోలీసులకు ఆదేశించిన ఎమ్మెల్యే...




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరమ్మా ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ, పలు సమస్యలపై గ్రామాలలో సభలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించడంతో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సాగుతున్న గ్రామసభలు రాస భస కొనసాగుతున్నాయి. బాన్సువాడ పట్టణంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న గ్రామ సభలో, పలువురు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంహాలేదంటూ ఎమ్మెల్యేలు నిలదీశారు. రైతు భరోసా 15000 ప్రకటించిన, ప్రస్తుతం 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అంటూ కొంతమంది రైతులు, ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వరంగల్ వేదికగా కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిందని. మేనిఫెస్టో ప్రకారం హామీలు నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. బాన్స్వాడ గ్రామ సభలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతుండగా బారస బాన్సువాడ సీనియర్ నాయకులు . జుబేర్ , ఎమ్మెల్యే ను ప్రశ్నిస్తుండగా, తాను మాట్లాడిన తర్వాత మాట్లాడా లంటూ ఎమ్మెల్యే పోచారం ఆదేశించినప్పటికీ, బారస నాయకుడు జుబేర్ సమస్యలపై నిలదీశారు. ఒక దశలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అసహనానికి గురయ్యారు. సభ నుంచి బయటకు పంపండి అంటూ పోలీసులకు ఆదేశించారు. అర్హులైన వారందరికీ రెండు పడక గదులు, రేషన్ కార్డులు, పింఛన్లు అందలేదంటూ పలువురు గ్రామసభలో గందరగోళానికి సృష్టించారు. ఇటీవల ప్రజా పాలనలో కావలసినన్ని దరఖాస్తు ఫారం లు తీసుకున్న తర్వాత ఇప్పుడు మళ్లీ సమగ్ర స్థాయిలో సర్వే చేపట్టి నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

## కలప డీసీఎం పట్టివేత..




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

మహారాష్ట్ర నుండి వస్తున్న డీసీఎం వ్యాన్ ను బోధన్ మండలం కల్దుర్కి రాజన్న చౌరస్తా వద్ద పోలీసులు ఆపారు. బుధవారం రాత్రి డిసిఎమ్ ను పట్టతో కప్పు కొని వస్తుండ డంతో పోలీసులు అను మానంతో డీసీఎంను ఆపడంతో డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు. డీసీఎంలో కలప ఉండడంతో బోధన్ రూరల్ ఎస్సై మచందర్ రెడ్డి గురువారం ఉదయం ఫారెస్ట్ అధికారులకు అప్ప గించారు. ఫారెస్ట్ అధికారులు 7వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.

## ట్రస్మా మెమోంటో ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలన్ని విద్యార్థులకు సేవలందించడంలో ముందున్నాయని ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. బోధన్ లోని ఆచంపల్లిలో గల ఇందూర్ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెమోంటో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యను అభ్యసిస్తున్నారని వారిని అన్ని రంగాలలో రాణించే విదంగా తీర్చిదిద్దే అవసరం ఉందన్నారు. జిల్లా ట్రస్మా అధ్యక్షుడు ,ఇందూర్ విద్యాసంస్థల డైరెక్టర్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ..నేడు ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు ఎన్నో సమస్యలను ఎదుర్కుంటున్నాయని అన్నారు. వాటి పరిష్కారానికై ట్రస్మా కృషి చేస్తుందని వివరించారు. విద్యార్థుల, తల్లిదండుల సేవలలో ప్రైవేట్ పాఠశాలలన్నీ అన్ని వేళలా ముందుకు సాగుతున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించు కోవడంలో అందరిని భాగస్వామ్యులను చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా ట్రస్మా తరుపున ప్రతి పాఠశాలకు మమోంటోను అందించి, పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారులు దిగంబర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కార్తిక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జై ప్రకాశ్, బోధన్ డివిజన్ అధ్యక్షులు మిద్దెల రాజు, బోధన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, బోధన్ అధ్యక్షులు ముస్యాల హరిక్రిష్ణ,కోశాధికారి హన్మండ్లు,ఇందూర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుడికి సన్మానం




టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ నగరంలోని ఉమెన్స్ కాలేజీలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అస్మిత ఖేలో ఇండియా ఫుట్బాల్ అండర్ 15 బాలికల పోటీలను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవేణు, డాక్టర్ కవిత రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాస్కర్ బాల అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుడికి మద్దుల మురళిని మెమెంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఒలంపిక్స్‌లో మెడల్స్ సాధించడమే ధ్యేయంగా ఖేలో ఇండియా క్రీడలు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా







టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కేల ఇండియా క్రీడలు ఒలంపిక్ లో మెడల్సే ధ్యేయంగా ప్రవేశపెట్టిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ కళాశాల మైదానంలో డాక్టర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అండర్ 15 బాలికల అస్మిత కేలో ఇండియా క్రీడ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం క్రీడల పట్ల గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహిస్తుందన్నారు. తాను సైతం నిజామాబాద్ జిల్లాలో క్రీడలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారులు ఇలాంటి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలో క్రీడా మైదానాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ చేద్దామని అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఏర్పడ్డ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహాగా ఫుట్బాల్ క్రీడాకారుడు కావడంతో రాష్ట్రంలోనే అన్ని జిల్లాలలో స్టేడియాలను పునరుద్ధరించి క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ క్రీడా వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు. అనంతరం జాతీయస్థాయి హాండ్ బాల్ టోర్నమెంట్లో బంగారు పతకం సాధించిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాల క్రీడాకారిణి అంజలికి వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ , చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్ బాల్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఫుట్బాల్ సంఘం కార్యదర్శి పాల్గుణ, డాక్టర్ కవిత రెడ్డి, నవ్య భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ భారతి, మహేందర్, రాష్ట్ర ఫుట్బాల్ అబ్జర్వర్ గా బ్రిజేష్ కుమార్, జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు ఫారుక్ అలీ, జావిద్, ఫుట్బాల్ కోచ్ గొట్టిపాటి నాగరాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-01-2025
4

# మీది కుక్కతోక వంకర బుద్ధి.. ఇప్పటికైన మారండి.. : డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు, కేటీఆర్, కవితలు ప్రజలను రెచ్చగొడుతూ మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ సభలలో పోలీసులు రాజ్యమేలుతున్నారని హరీష్ రావు అంటుండు, హరీష్ రావుకు సూటిగా ప్రశ్నిస్తున్న మీ ముఖ్యమంత్రి పోలీసులు లేకుండా గ్రామ సభలకు వచ్చారా, అసలు మీరు ఏనాడైనా గ్రామ సభలకు పోలీసులు లేకుండా పోయారా, కేసీఆర్ ఏ రోజైనా మంత్రులతో సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. ఏ మంత్రికి స్వేచ్ఛ లేకుండా పరిపాలన చేశారు. సిద్ధిపేట జిల్లాకు కేసీఆర్, హరీష్ రావు లు ప్రాతినిధ్యం వహించారు కదా పది సంవత్సరాలలో మీరు ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు, ఎన్ని ఇండ్లు ఇచ్చారు.. మాట్లాడటానికి సిగ్గుండాలి అని అన్నారు. మీరు రైతు బంధు పథకంలో భూ స్వామ్యులకు,పెట్రోల్ బంకుకు, ఫంక్షన్ హాళ్లు, పార్కింగ్ స్థలాలను నిర్వహిస్తున్న భూములకు ఇచ్చారు. కంచే చేను మేసిన చందంగా బిఆర్ఎస్ కౌలు దారుడిని కిరాయిదారునిగా అభివర్ణించి కౌలు రైతులకు ఏమాత్రం సహాయం అందకుండా చేసింది కేసీఆర్ సర్కార్, దాంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులను ఆత్మహత్యల వైపు పూరి కొలిపినట్లు అయింది. మీ హాయంలో సుమారు 7వేల మంది రైతులు చనిపోయారన్నారు. మా ప్రజా ప్రనుత్వంలో 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సంవత్సరం 45లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు. గ్రామ సభలో పేర్లు లేనివాళ్ళు మళ్ళీ అప్లై చేసుకోవాలని క్లియర్ గా చెప్పారు ఐనా హరీష్ రావు, కేటిఆర్, కవితలు ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారు. పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేరు కానీ ఇప్పుడు గ్రామాలల్లో లొల్లులు పెడుతున్నారు. రేషన్ కార్డుల నిరంతర పక్రియ, లిస్టులో పేర్లు లేకుంటే మళ్లీ అప్లై చేసుకోండి అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాము. హైదరాబాదును నెట్ జీరో సిటిగా, పర్యావరణ రహితంగా తీర్చిదిద్దాలనేది మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం. సింగపూర్, దావోస్ పర్యటనలో 70 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి, రైసింగ్ టీమ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు, దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై కొత్త రికార్డు నమోదు చేసింది. రూ 56,300 కోట్లు దావోస్ లో ఒక్కరోజులోనే తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు. ఒకే రోజు దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుకు సూటిగా ప్రశ్నిస్తున్న హౌసింగ్ బోర్డ్ స్థలాలు కాంగ్రెస్ కబ్జాలు చేస్తుందని అంటున్నారు, హౌసింగ్ బోర్డు కాలనిలో అన్ని ప్రభుత్వ స్థలాల్లో వైన్ షాపులు పెట్టి అందరి దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావు అవినీతి మీద ప్రజలు ధర్నా చేస్తారన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది. పది ఏండ్లలో మీరు చేసిన మోసాలు చాలని, ప్రతి పేద కుటుంబాలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది అన్నారు...

## దళిత గిరిజన ప్రొఫెసర్లపై

# అవమానకర వ్యాఖ్యలు మానుకోవాలి

- జెఎన్‌టియూ హెచ్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం.
- దళిత గిరిజన ప్రొఫెసర్ల పై నిరాదార ఆరోపణలు చేస్తే ఊరుకోము..
- దీన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తీవ్రంగా ఖండిస్తుంది..

స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు జవ్వాజి దిలీప్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ హెచ్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యం లో వైస్ ఛాన్సలర్ ఛాంబర్ ఎదుట ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్ మాట్లాడుతూ, జెఎన్ టియూహెచ్ విశ్వవిద్యాలయంలో కొంతమంది విద్యార్థులకు పనికట్టుకుని అదే పనిగా దళిత గిరిజన గిరిజన జాతికి చెందిన ప్రొఫెసర్ల పై ఆరోపణలు చేస్తూ వారిని ఎదగకుండా కుట్రలు చేస్తున్నారు దీన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తీవ్రంగా ఖండిస్తుంది. ఒకవేళ పత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం నిజంగా పరీక్షల విభాగంలో అక్రమాలు జరిగితే పూర్తిస్థాయి న్యాయవిచారణ జరిపి అందుకు బాధ్యులను శిక్షించాలి తప్ప పనిగట్టుకుని ఒక గిరిజన జాతికి చెందిన మహిళా ప్రొఫెసర్ ని తొలగించాలని పరువు భంగం కలిగించడం నిజంగా బాధాకరం అన్నారు. పరీక్షల విభాగంలో జరిగిన అవకతవకలపై కొన్ని విద్యార్థి సంఘాలు పనిగట్టుకుని దళిత గిరిజన ప్రొఫెసర్లను అక్రమార్కులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తీవ్రంగా ఖండిస్తుంది. ఇటువంటి పిచ్చి చర్యలకు పాల్పడవద్దని హితవు పలుకుతుంది. వెంటనే జేఎన్ టియూహెచ్ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు సైతం న్యాయ విచారణ చేసి పత్రికల్లో వచ్చిన కథనాలు లో ఉన్న వాస్తవాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేయడం జరిగింది నిజంగా అక్రమాలు జరిగినట్లయితే అందుకు సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలి అంతేతప్ప అణగారిన వర్గాల కు సంబంధించిన ప్రొఫెసర్లను బధనాం చేయాలని చూస్తే, ఎస్సీ ఎస్టీ లను ఏకం చేసుకొని ఉద్యమిస్తామని, అవసరం ఐతే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని సంప్రదించి తగిన చర్యలు తీసుకునేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. పరువు నష్టం దావా వేసి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. గతంలో సైతం ఇదే విద్యార్థి నాయకులు ఒక దళిత ప్రొఫెసర్ పై ఆరోపణలు చేసి చేయాల్సినంత పరువుకు భంగం కలిగించే తర్వాత అటువంటి సంఘటనలు ఏం జరగలేదని విషయంలోపం వల్ల ఆ దళిత ప్రొఫెసర్ని తప్పుగా భావించామని క్షమాపణ లేఖను సైతం ఇవ్వడం జరిగింది. కావున ఏదైనా సంఘటన విషయంలో వ్యవస్థాపరంగా ఉద్యమించాలి తప్ప వ్యక్తిగతంగా పరువుకు నష్టం కలిగించే చర్యల కు ముగింపు పలకాలి అన్నారు. విశ్వ విద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి వచ్చి తగిన చర్యలు తీసుకుంటాం, పరీక్షల విభాగం సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యుల ను శిక్షిస్తాం తప్ప, దళిత గిరిజన ప్రొఫెసర్లకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చిన అనంతరం ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, సాయి కుమార్ రాథోడ్, సుజయ్ దార్ల, సాగర్ నాయక్, ధనుంజయ్ కుమార్, గౌతం, దుర్గ ప్రసాద్, హరికృష్ణ మాదిగ, ఆనంద్ మాదిగ, సిద్ధార్థ, శివ, కుమార్ తదితరులున్నారు.

# సుభాష్ చంద్ర బోస్ జయంతి

## నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు ఆజాద్ హింద్ పౌజు వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రబోస్ అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం మూసాపేటలోని ఆయన విగ్రహానికి వేసి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు, భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్ర బోస్, అని ఆయన చేసిన త్యాగం దేశ చరిత్రలో చెరిగిపోనిదన్నారు.



# సాంఘిక సంక్షేమ కళాశాల సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా

## నాణ్యత ప్రమాణాలు విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



సాంఘిక సంక్షేమ ఇతర గురుకుల వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు సమకూర్చే భోజనం మెనూ ప్రకారము నాణ్యతను విస్మరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి యోగితా రాణ హెచ్చరించారు.జామాబాద్ జిల్లా ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాల ను రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగితా రాణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పాఠశాల ఆవరణలో మొత్తము తిరిగి పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు బోధన పద్ధతులు, తీరును సమీక్షించారు. పాఠశాల కళాశాలలో మూత్రశాలల, మరుగుదొడ్ల నిర్వహణ, వసతి గృహం నిర్వహణ, విద్యా బోధన ప్రమాణాల, భోజన మెనూ ప్రకారం నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, తరగతుల నిర్వహణ తదితర అంశాల పై పరిశీలన సమీక్ష నిర్వహించారు. తాగునీటి వసతి, ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉదయం, రాత్రి వేళలో నిర్వహిస్తున్న విద్య బోధన ప్రత్యేక తరగతుల నిర్వహణ, వ్యాయామం నిర్వహించడం తదితర అదనపు కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు.కళాశాలస్థాయిలో ప్రయోగశాలల నిర్వహణ, సీ. సి. కెమెరాలు పనితీరు ను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలాపూడి రవికుమార్, పాఠశాల స్థాయి జిల్లా విద్య అధికారి అశోక్, మండల ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగితా రానా మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య పేద విద్యార్థులకు అందజేయడం కోసం నోట్ బుక్కులను విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి యోగత రాణకు అందజేశారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నేతాజీ జయంతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఉదయం స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశ దాస్య శృంకలాలను తెంచడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన ప్రాణాలను ఫనంగా పెట్టాడని అన్నారు.ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి జాతీయోద్యమ నాయకులలో తనదైన శైలిలో పోరాటం చేసిన మహనీయుడు నేతాజీ అని అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేతాజీ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నారని, దేశ భక్తి దినోత్సవంగా, జాతీయ అమర వీరుల దినోత్సవంగా, పరాక్రమ దివస్ గా, శౌర్య దివస్ గా వివిధ ప్రాంతాల్లో వివిధ రూపాల్లో నేతాజీ జన్మదినోత్సవం జరపడం గర్వకారణమని అన్నారు. విద్యార్థి దశలోనే నేతాజీ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# యూత్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.

## పాల్గొన్న మాజీ సర్పంచ్ ఎస్.కె వజీర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని స్టేషన్ బోనకల్ లో సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎస్కె వజీర్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకమని బ్రిటిష్ వారిపై పోరాడటానికి ఆజాద్ హిందు అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి దేశానికి స్వాతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. అతనికి నేతాజీ అనే బిరుదుతో సత్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ ఎస్కె వజీర్, సుభాష్ చంద్రబోస్ యూత్ అధ్యక్షుడు మండూరి వెంకటేశ్వరరావు, సభ్యులు ఈస్రం రాజశేఖర్,కనకపుడి రాజా వెంకీ భాను, సాయి,పార్దు తదితరులు పాల్గొన్నారు.

# నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాలెండర్ పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క మరియు అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ నందిని విక్రమార్క ఫోటోలతో మడిపల్లి భాస్కర్ ముద్రించిన 2025 వ సంవత్సరం క్యాలెండర్ ను నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య, గ్రామ ఉపాధ్యక్షులు రాజశేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు ఎస్ కే భాష, పంది ,మురళీకృష్ణ, జమ్మల అశోక్ రెడ్డి మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జగన్నాధపురం గ్రామాల్లో గ్రామసభ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి చామర్తి కృష్ణమ చారి అధ్యక్షతన పంచాయతీ ఆఫీస్ నందు జగన్నాధపురం గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు పథకాల అమలు కొరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి వీరభద్ర నాయక్, ఏ ఈ ఓ పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించి ఈకార్యక్రమంను ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-01-2025



# వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

## గ్రామ సభలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు, గ్రామ సభల ద్వారా సేకరించిన వివరాలను వెంట వెంటనే ఆన్ లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. బోధన్ మండలం బండార్ పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామసభ నిర్వహిస్తున్న తీరును, సదుపాయాల కల్పనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తిస్తూ రూపొందించిన ముసాయిదా జాబితాను పరిశీలించి, గ్రామ సభలో చదివి వినిపించారా అని అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల కోసం గ్రామ సభలో కొత్తగా వచ్చిన దరఖాస్తుల గురించి ఆరా తీశారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలను ఆన్ లైన్లో నమోదు చేయించాలని ఆదేశించారు. వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అనంతరం బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ప్రతి రోజు భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

# కామ్రేడ్ అనసూయక్క జీవితం ఆదర్శనీయం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సభ్యురాలు కామ్రేడ్ అనసూయక్క సంతాప సభను పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో జరిగింది. ముందుగా కామ్రేడ్ అనసూయక్క చిత్రపటానికి పూలమాలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ఆదరై మాట్లాడుతూ.. కామ్రేడ్ అనసూయక్క సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవిత సహచరిగా, పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో జీవించారన్నారు. పెళ్లయిన కొద్దిరోజులకే కామ్రేడ్ యాదగిరి పార్టీకోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసినా అనసూయక్క ఎదురు చెప్పలేదన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో కామ్రేడ్ యాదగిరన్న రహస్య జీవితంలోకి వెళ్ళారని, అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు పుట్టి, గర్భిణిగా ఉన్న అనసూయక్క కష్టాలు రెట్టింపైనా కష్టనష్టాలను ఓర్చుకుందన్నారు. ఎమర్జెన్సీ తర్వాత కూడా పోలీసులు కామ్రేడ్ యాదగిరన్నపై నిర్బంధాన్ని, దాడులను వేధింపులను, మరోవైపు అతివాద పీపుల్స్ వార్ దళాల భౌతిక దాడులకు అనసూయక్క బెదరలేదన్నారు. పార్టీ స్పిరిట్ ను వదలలేదన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడ్డా కష్టాలకు వెరవకుండా, కుటుంబ భారాన్ని మోశారన్నారు. ఇద్దరు కూతుళ్లు, కొడుకు కులాంతర, ఆదర్శ వివాహాలను అనసూయక్క సంపూర్ణంగా స్వాగతించారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న పార్టీ పనుల్లో తలమునకలై ఉంటుంటే, అనసూయక్క కుటుంబ బాధ్యతలను మోశారన్నారు. ఎప్పుడూ ఆడంబరాలకు పోలేదన్నారు. పార్టీ ఇచ్చిన అలవెన్స్ లతోనే సర్దుకుంటూ, అతి సాధారణ జీవితం గడిపారన్నారు. జీవితాంతం పార్టీనీ కుటుంబంగా భావించి, పార్టీ పద్ధతిలోనే జీవించారని కొనియాడన్నారు. చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ కు, వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన శరీరాన్ని దానం చేసి ఆదర్శమయ్యారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న జీవిత సహచరిగా, పార్టీ సభ్యురాలిగా కామ్రేడ్ అనసూయక్క జీవితం పార్టీ కుటుంబాల్లోని మహిళలకు ఆదర్శనీయమన్నారు. ప్రజా గాయకుడు సిర్ప లింగన్న తన పాటలతో నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సుధాకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య,మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్,భాస్కర్, రామ్మోహన్ రావు,ఏ. రవీందర్, సాయన్న, సురేష్, కిషన్, మురళి, కే.గణేష్, వి. గోదావరి, సుధారాణి కే.సంధ్యారాణి,భాస్కరస్వామి,నారాయణ, సాయిబాబా,మోహన్,గంగారాం కామ్రేడ్ అనసూయక్క కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయములో ఘనముగా నేతాజీ జయంతి

గౌరవ అతిథిగా హాజరైన ఏ.ఎమ్.ఓ చంద్రశేఖర్ ఆజాద్

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న

ఇంచార్జీ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారం కేంద్రీయ విద్యాలయం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పరిక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి, చూపిన పోరాట పటిమ ఉన్నతమైనదని అన్నారు.జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల యందు నేతాజీ చిత్రపటానికి పూలమాలను సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో పరాక్రమ్ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల పోరాటపటిమను విద్యార్థులకు పరిచయము చేయుటకై లఘు చిత్రాన్ని ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించినారు. అనంతరము పరీక్ష పై చర్చ లో భాగముగా విద్యార్థులు నిరంతరము పాఠ్యపుస్తకాలను చదవడం, పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం ద్వారా, గతంలోని పరీక్షా పత్రాలను సాధన చేయడం ద్వారా,ౕరీక్షా ఒత్తిడిని విద్యార్థులు సులభంగా అధిగమించవచ్చునని గౌరవ అతిథి చంద్రశేఖర్ ఆజాద్ ఏ. ఎం. ఓ. మహబూబాబాద్ జిల్లా గారు విద్యార్థులను ఉద్దేశించి తన ప్రసంగంలో తెలిపినారు. వివిధ పాఠశాలలు మరియు కళాశాల నుండి వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించినారు.పోటీలో ప్రథమ స్థానంలో మహమ్మద్ తౌసిఫ్, కేంద్రీయ విద్యాలయము, మహబూబాబాద్., ద్వితీయ మరియు తృతీయ స్థానంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,గూడూరు విద్యార్థులు భారత్ సింహ మరియు సుభాష్ ద్వితీయ మరియు తృతీయ స్థానం సాధించిగా విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్ ను కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ , బహుకరించారు.పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంస పత్రముతో పాటు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ద్వారా రచింపబడిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాన్ని అందించినారు. విద్యార్థులందరికీ స్వీట్లు, స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో టెన్సిన్ డోల్మా, రితేష్ మౌర్య ,సతీష్ చౌదరి ,దుర్గాప్రసాద్, క్రాంతి, శ్రీలత ,ఆఫ్రిన్, శుక్ల ,సుమిత్, భాస్కర్ ,బాబా ఫిరోజ్, అమన్ పాషా ,సౌజన్య ,శృతి ,తపస్వి, యాస్మిన్, మోసిన్ బేగ్, జితేందర్, వర్మ, ఇమాముద్దీన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్‌ని సన్మానించిన లాయర్స్ ఫోరమ్ బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ నీ లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ ప్రతినిధి బృందం శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కుర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ పుల్ల కార్తీక్ మాట్లాడుతూ న్యాయవాదులంతా సామాజిక న్యాయం కోసం ఉద్యమించడం న్యాయవాద వృత్తికి ఎంతో గర్వకారణం, నర్రి స్వామి న్యాయవాదిగా ప్రాక్టీస్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు అభినందనీయం అన్నారు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, చౌటుప్పల్ కోర్ట్ బారాసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ.. న్యాయవాదుల్లో సామాజిక చైతన్యం కోసం లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్ ను రూపొందించడం జరిగింది. ఈ క్యాలెండర్ ని జస్టిస్ పుల్ల కార్తీక్ అందజేయడం చాలా సంతోషకరమన్నారు రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థలో నీ నియమాకాలో సామాజిక న్యాయం పాటించాలని మా లాయర్స్ ఫోరం కోరుతుందని తెలియజేశారు సీనియర్ న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి అంచలంచలుగా ఎదిగి హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ కార్తీక్ కలుసుకొని సన్మానించడం మా నాయకులందరికీ గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, లాయర్స్ పురం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, బార్ కౌన్సిల్ మెంబర్ జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు సుంకర జనార్ధన్, సాయి యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్, జూనియర్ న్యాయవాదులు ఉదయ భూక్య, సుదర్శన్ నేత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# భారీ జాతీయ జెండా ఏర్పాటుకు రూ.51వేల విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని నిర్మిస్తున్న 101అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణకు పట్టణంలోని శ్రీ మహా లక్ష్మీ ట్రస్ట్ పట్టణ అభివృద్ధి కమిటి తరపున 51వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఏక చక్ర సేవ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కు ఏర్పాట్లు చేస్తున్నారు. జెండా ఏర్పాటు కోసం పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రైవేటు విద్యా సంస్థలు విరాళాలు అందించాయి.ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నలుపరాజు సహదేవ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి నా పాల్వాయి స్రవంతి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల మరణించడంతో సర్వేల్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి చిత్ర పటానికి పుల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి వారితో పాటు డీసీసీబీ మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి , శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ చెర్మెన్ వేనుముల జగన్ రెడ్డి.బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరామళ్ళ జంగయ్య గౌడ్ ,కట్టెల సత్తయ్య , బి ఆర్ ఎస్ పార్టీ నారాయణపురం యూత్ ప్రెసిడెంట్ అదేపు సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# పుట్టపాక గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం పుట్టపాక గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన గ్రామా సభ ఎంపీ ఓ నరసింహారావు,స్పెషల్ ఆఫీసర్ వెంకన్న గ్రామ పంచాయతీ సెక్రటరీ సత్యం,ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరసింహ మాట్లాడుతూ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీ భరోసా,కొత్త రేషన్ కార్డులు, అర్హులైన వారికి రైతు భరోసా గ్రామసభలో అన్నారు. మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్యం ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పిట్టె కృష్ణ, గంజి కృష్ణవేణి, కుమ్మరి జంగయ్య,ఆశ వారకర్లు పాల్గొన్నారు. గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న వారు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గంగ పుత్ర సంఘ విరాళం..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని ఊట్ పల్లి గంగ పుత్ర సంఘ ఆధ్వర్యంలో లక్షా యాభై వేల రూపాయల విరాళం అందించారు. గ్రామంలోని పాత ఊరు హనుమాన్ ఆలయ అభి వృద్ధి పనుల కు వీటిని అందించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎడపల్లి మండలం పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరడి రవికుమార్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో సంక్షేమ పథకాలపై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా నిరడి రవికుమార్ మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకులు తమ ఉద్దేశాలను పథకాలపై తెలియజేశారని,మాపార్టీ ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందన్నారు. పథకాలు అమలు చేస్తున్నప్పుడు కొంత ఒడి దుడుకులు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామసభలు ఏర్పాటు చేశారని, ప్రతీ నిరుపేదకు సంక్షేమ పదకాలు అందేలా చూస్తామని,కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీరడి రవికుమార్ అన్నారు. గ్రామంలో ఏదైన పొరపాట్లు వుంటే వాటిని ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డి దృష్టికి తీసుక వెల్లి నిరుపేదలకు న్యాయం చేస్తామని వారు పేర్కొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-01-2025


# నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకు స్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని 7వ డివిజన్ న్యాల్కల్ రోడ్, 24వ డివిజన్ గాయత్రి నగర్, 26వ డివిజన్ పెద్ద బజారు, 48వ డివిజన్ కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్, 50వ డివిజన్ పెద్ద బజారు, 28వ డివిజన్ గాజుల్ పేట్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. 14వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా ప్రతి డివిజన్‌కు రూ.10 లక్షలు నిధులు కేటాయించామని తెలిపారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి నియోజ కవర్గ అభివృద్ధి కోసం రూ. 100 కోట్ల నిధుల విడుదలకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలు నెరవేర్చడం, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడం నా ధ్యేయం అని చెప్పారు.

## అభివృద్ధి కోసం నిరంతరం కృషి

నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాల సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరి సహకారం కోరుతూ ప్రజల అవసరాలు తక్షణం నెరవేర్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ నీతూ కిరణ్, స్థానిక కార్పొరేటర్లు సుక్క మధు (7వ డివిజన్), ఇప్పకాయల సుమిత్ర, కిషోర్ (24వ డివిజన్), బంటు వైష్ణవి, రాము (26వ డివిజన్), బట్టు రాఘవేందర్ (50వ డివిజన్), చందుపట్ల వనిత, శ్రీనివాస్ (48వ డివిజన్), ఇల్లేందుల మమత, ప్రభాకర్ (28వ డివిజన్) సహా పలువురు నాయకులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి



### రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మారం గురుకుల బాలికల కళాశాలకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజమబాద్ నగరంలోని పాలిటెక్నిక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా ఉన్నతీకరించాలని కోరారన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించండని కోరారు. డిచ్పల్లి కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో అగ్రికల్చర్ సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నసీర్, సృజన్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో రైతు వేదిక నుంచి నాగులవంచ, బోనకల్ ప్రధాన రహదారి వరకు 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీ.సీ రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ శంకుస్థాపన చేశారు .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరభద్రం, మడుపల్లి భాస్కర్ గౌడ్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు,మండల కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, నారపోగు కొండలరావు, పరస గాని సతీష్ ,చట్టు వెంకటేశ్వర్లు, మజీదు,నాగులవంచ గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్య నారాయణ,సిలువేరు సైదులు, కోలేటి నాగేశ్వరరావు, ఏటుకూరి రవి,ఆలస్యం బసవయ్య, సైదా నాయక్,వెచ్చ మంగపతి రావు , ముత్తినేని వెంకటేశ్వర్లు,ఆలస్యం రవి,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,భైరబోయిన హనుమంతరావు,నన్నక అప్పారావు,బైరు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి గోపాల్ రావు, ఆలస్యం శ్రీనివాసరావు, ఆలస్యం శంకర్, గురజాల జయ, ఇమ్మడి కాశయ్య , సామినేని అప్పారావు,నన్నక నాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, నెల్లూరు రమేష్,తన్నీరు నరసింహారావు, కోలేటి వెంకటేశ్వర్లు ,రౌతు బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు దేశ బోయిన గడ్డయ్య మృతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దేశ బోయిన గడ్డయ్య (80)అనారోగ్యంతో గురువారం తుది శ్వాస విడిశారు. దేశ బోయిన గడ్డయ్య పార్థివ దేహానికి సిపిఐ, సిపిఎం నాయకులు ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. విప్లవ జోహార్లు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,సిపిఐ నాయకులు భైరబోయిన హన్మంతరావు, యెనిశెట్టి రాజేశ్వరావు, సిపిఎం నాయకులు మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, మునుకుట్ల సుబ్బారావు, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం కృష్ణమూర్తి, సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ కందరబోయిన కొండలరావు, సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి లతో పాటు, సీతంపేట మాజీ గ్రామ సర్పంచ్ నారపోగు కొండలరావు, నాయకులు అలిస్యం బస్వయ్య తదితరులు పాలొగొన్నారు.

## రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి

### ఏ ఈ ఓ కళ్యాణి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ రైతు వేదిక పరిధిలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం పొందినటువంటి గ్రామాల రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని నాగులంచ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కళ్యాణి తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్బుక్ జిరాక్స్ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జతపరిచి నాగులవంచ రైతు వేదికలోశుక్రవారం ఇవ్వగలరని ఆమె కోరినారు .గతంలో రైతుబంధు పడిన రైతులు ఇప్పుడు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.

## లింగవారి గూడెం గ్రామపంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్





యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం లింగవారి గూడెంలో గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన గ్రామా సభ ఎమ్మార్వో ఎం.కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వెంకన్న గ్రామ పంచాయతీ సెక్రటరీ జ్యోతిర్మయి, ఏఈఓ ఎస్ నవ్య, టెక్నికల్ అసిస్టెంట్ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు , అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీ భరోసా , కొత్త రేషన్ కార్డులు, అర్హులైన వారికి రైతు భరోసా గ్రామసభలో అన్నారు. మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల అశోక్ ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కత్తుల లక్ష్మయ్య, కత్తుల మల్లయ్య, కత్తుల యశోద, మారగొని పారిజాత, పల్లె కలందర్ రెడ్డి, యు బి కే ఆశ రకర్లు పాల్గొన్నారు. గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న వారు కూసుకుంట్ల సత్తిరెడ్డి, పల్లె దయాకర్ రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి, పల్లె పుష్పా రెడ్డి, పల్లె జంగా రెడ్డి,పల్లె పుల్లారెడ్డి, పల్లె దామోదర్ రెడ్డి, బద్దుల వెంకటేష్, కత్తుల ధర్మయ్య, కత్తుల నరసిహం, కత్తుల కిష్టయ్య, కత్తుల బాలకృష్ణ, కత్తుల హరికృష్ణ, కత్తుల విజయకుమార్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్క కాశ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ సచివాలయంలో పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో తుర్క కాశ కార్మిక సోదరులకు పట్టించుకునే పాపాన పోలేదు అని ఇప్పుడు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో తుర్క కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చాలని అదేవిధంగా ప్రజా పాలన భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో మొట్ట మొదటి ప్రాధాన్యత తుర్క కాశ కార్మిక సోదరులకు ఇవ్వాలని .తుర్క కాశ కార్మిక సోదరులకు 45 సంవత్సరాల నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో రసాభాసగా గ్రామసభ...

### అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారని ఆగ్రహం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది.ఇండ్లు ఉన్నవారికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారని, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ పదకంలో అర్హులను కాదని,అధికార పార్టీ వారు సూచించిన వారికే ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు మంజూరు చేశారని గ్రామస్తులు అధికారులపై మండి పడ్డారు.సర్వే సరిగా నిర్వహించలేదని దీని ఫలితంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల మంజూరు లిస్ట్ లో పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో గ్రామసబలో అధికార పక్షం,బిఆర్ఎస్ నాయకుల మద్య వాదోప వాదాలు పెరిగి గొడవ పెరిగి పోవడంతో గ్రామసభ అర్ధంతరంగా ముగిసింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సురేష్ ముత్తెన్నలు మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలోని వివిద గ్రామాలలో బుదవారం నిర్వహించిన గ్రామసభలు ఎన్నికల స్టంట్ గా వారు అభివర్నించారు. రానున్న ఎన్నికలలో లబ్ది పొందడానికి ఇండ్లు మంజూరు చేశామని,రేషన్ కార్డులు ఇచ్చామని, ఆత్మీయ భరోసా ద్వారా రూ.12వేలు ఇస్తున్నామని చెప్పుకుంటూ ఓట్లు అడగడానికే ఈ గ్రామ సబలు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు.

## మాక్లూర్ మండల పలు గ్రామాలలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి..

టైమ్స్ఆఫ్ వార్త-మాక్లూర్



మాక్లూర్ మండల పరిధి పలు గ్రామాలలో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మాక్లూర్ కేంద్రంలో వీడిసి క్యాషియర్ రవి ఆధ్వర్యంలో,సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేశారు. చిన్నపూర్, కల్లడి, మదన్పల్లి బోర్గం, గ్రామాలలో నేతాజీ శుభాస్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భముగా మాక్లూర్ విడిసి కోశాధికారి రవి మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించి, ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెచ్చిన దీరశాలి అని అన్నారు.శాంతితో భారత దేశానికి స్వాతంత్రం రాదనీ గాంధీతో వేధించి,ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని నిర్మించి, మహిళలను సైతం అందులో భాగం చేసి జైహింద్ అని నినాదం చేసిన వ్యక్తి అన్నారు.యువత నేతాజీ జీవితాచరిత్రచదివి దేశంకోసం పాటుపడాలనిఅన్నారు. కార్యక్రంలో వీరితోపాటు విడిసి అధ్యక్షులు ప్రసాద్, రమణ, రవి యాదవ్, పెద్దలు లక్ష్మినారాయణ, జాఫర్, డక్ ఫారం పెద్ద గంగాధర్, దత్తు, రాముడు అలాగే చిన్న పూర్ గ్రామంలో, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కేవిరమణచారి, విద్యార్థులు, పాల్గొన్నారు



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 24-01-2025


# హామీలపై సర్కార్‌ను ప్రశ్నించండి

- కాంగ్రెస్ అన్యాయాలను నిలదీయండి.. ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు
- నిజామాబాద్ జిల్లా ప్రజలంతా నిరసన గళమెత్తాలి
- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై సర్కార్ ను ప్రశ్నించండి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామసభల సాక్షిగా కాంగ్రెస్ అన్యాయా లను నిలదీయాలన్నారు. ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు జరుగుతోందన్నారు.ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలకే గతి లేదు. ఇక ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామంటే నమ్మేదెవరు..? అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల మంజూరు పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజల తిరుగుబాటు కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు.ఆరు గ్యారంటీలకే ఉప్పు పాతరేసి కొత్తగా ఈ డ్రామాలేమిటని ప్రజలు నిలదీస్తు న్నారన్నారు.ఎక్కడికక్కడ హామీల అమలుపై ఎమ్మెల్యేలను ప్రజలు నిలబెట్టి అడుగుతూ ఒరగబెట్టి కడుగుతున్నారు. ఆర్మూర్ లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై ఇళ్లు ఎప్పుడు కట్టిస్తావని మహిళలు తిరగబడ్డారని, భువనగిరి ఎమ్మెల్యే ను ఉరికిచ్చికొట్టారని ఆయన తెలిపారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఇస్తామని నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అనడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సర్కస్ పీట్లు లోకల్ బాడీ ఓట్ల కోసం కాంగ్రెస్ పడుతున్న పాట్లు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఇది పీపుల్స్ సర్కార్ కాదు, గ్రాఫిక్స్ సర్కార్ అని ఆయన ధ్వజమెత్తారు.అబద్దాలు చెబుతూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడకుండా ప్రజలకు నరకం చూపిస్తున్నారు.అమలుకాని ఆరు గ్యారెంటీలే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. గ్రామసభల టెంట్లు స్థానిక ఎన్నికల స్టంట్లు, ఇందిరమ్మ ఇళ్ళు ఎండమావిలో నీళ్లు, ఉత్తుత్తి రేషన్ కార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎండ్ కార్డ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో హీరో కావాలని ఇన్ని మోసాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ జీరో కాకతప్పదు అని ఆయన అన్నారు.గ్రామ సభల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే లేరని, మంత్రులు పత్తా లేకుండా పోయారని, ఎమ్మెల్యేలను గ్రామాలకు రానివ్వడం లేదని ఆయన చెప్పారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేరన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలంతా ప్రభుత్వ మోసాలపై నిరసన గళమెత్తాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# ఆపదలో కార్మికులకు అండగా రవిసింగ్..

- ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, రెడీమిక్స్ కంపెనీ, 21 మంది లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన
- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ" డ్రైవర్ లుగ మొత్తం 21 మంది డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం ఏమి లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ డ్రైవర్ లకి గత సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్, మొత్తం మూడు నెలల, వేతనం 21మంది డ్రైవర్ కార్మికులకు మొత్తం 19,00000 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని అందర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్", రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి 21 మంది కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం 1900000/- లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ లు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# టోల్ ప్లాజాను సందర్శించిన వినియోదారుల సంక్షేమ సమితి

## రహదారి వినియోగదారుల చైతన్యం పోస్టర్ల ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



"రహదారి భద్రత–వినియోగదారుల హక్కుల పరిరక్షణ" అంశంపై ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి నేతృత్వంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షులు వి. యన్. వర్మ, రాజుల రామనాథం, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్ లు ఇందల్ వాయి టోల్ ప్లాజాను సందర్శించారు. టోల్ ప్లాజా వద్ద ప్రతీ వాహన వినియోగదారుల నుంచి తప్పనిసరిగా టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్న నిర్వాహకులు, నిబంధనల ప్రకారం టోల్ ప్లాజా వద్ద "ట్రామా సెంటర్" లేక పోవడం గుర్తించారు. వాహన వినియోగదారులకు ప్రమాదం జరిగిన వెంటనే ఒక గంట లోపు చికిత్స అందించాల్సిన "గోల్డెన్ అవర్" లో ట్రామా సెంటర్ కు వెళ్లలేని పరిస్థితులను గమనించారు. ఇందల్ వాయి కి 27 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో ట్రామా సెంటర్ లేకపోవడం, మరొక వైపు డిచ్ పెల్లి ప్రభుత్వ హాస్పిటల్, కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్స్ లలో ట్రామా సెంటర్ లు లేక పోవడంతో ప్రమాదాలు జరిగిన వాహన వినియోగదారులు గోల్డెన్ అవర్ లో చికిత్స అందలేక ప్రాణాలు కోల్పోతున్నారని వినియోగదారుల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వినియోగదారుల ప్రతినిధులు నిజామాబాద్ లోని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో కలిసి రహదారి భద్రత – వినియోగదారుల చైతన్యం సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు.

# కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని కలిసిన ఎంపీ అర్వింద్

## అరవింద్ తో పాటు జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను వారి కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడకి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు. అంతేగాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు. అతి త్వరగా పసుపు బోర్డు కార్యక్రమాలను మొదలుపెడతామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ గా నియమించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మోరెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం..

## ఆలయ కమిటీ ఛైర్మన్ గా ప్రమాణం చేసిన తూము శ్రీహరి పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మూసాపేట్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వందల మంది భక్తుల మధ్య అత్యంత వైభవోపేతంగా గురువారం ఆలయం లో జరిగింది. ఈపాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ఆలయ కమిటీ ఛైర్మన్ తూము శ్రీహరి పటేల్ ని, కమిటీ సభ్యులు తూము రేఖ, గురుజాల నరేష్, ఠాకూర్ శిశుపూల్ సింగ్, పముదురుగా రాజు, వడాల వెంకటేష్, మైసయ్య యాదవ్ , చేత ప్రమాణ స్వీకరణ చేయించి, శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ,మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, ఏ బ్లాక్ అధ్యక్షులు, నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళు ,, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సభ విజయవంతం

## ముదిరాజ్ లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి.. ఇంచార్జి బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేశ్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ బాలానగర్ డివిజన్ ముదిరాజ్ నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మేకల శారద, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు బి .మాలతి , నాంపల్లి అధ్యక్షులు ఆర్ సాయిలు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ అన్న ,బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్ , ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి , చిల్కురు హరిచందు,,పంజా రాంచందర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య , మహంకాళి శివశంకర్ ,కుక్కల రమేష్ , కుక్కల రాజు పటేల్, ఎడ్ల మోహన్ రెడ్డి, నూతన ముదిరాజ్ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో ముదిరాజ్ కులస్థులు, యువకులు పాల్గొన్నారు.

# మామిడి తోటలో సస్యరక్షణ చర్యలుతో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

## జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



గురువారం నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రము తదితర మండలాలలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న మామిడి తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు తెలిపారు. తేనెమంచు పురుగు నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల ఎసిఫేట్ ం ఆకు మచ్చ నివారణకు రెండు గ్రాముల సాఫ్ కలిపి పిచికారి చేయాలన్నారు. పిచికారి చేసేటప్పుడు చెట్టు మొత్తం తడిచే విధంగా మొదలు కూడా తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. మామిడి కాయలు నాణ్యత కొరకు పిందె దశలో, నిమ్మకాయ దశలో ఉన్నప్పుడు ఫ్రూట్ బ్యాగింగ్ చేయాలన్నారు. దీనివల్ల కాయలు ఆకర్షణీయంగా, మంచి రంగుతో ఉండి మార్కెట్లో మంచి గిరాకీ వస్తుందన్నారు. మామిడికాయలను పక్వ దశలో కోసి కార్బైడ్ రహితంగా మాగించి రైతులు ఓన్ మార్కెటింగ్ చేసుకోవడం వలన నేరుగా రైతుకి మంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులు సిఫారసు చేసిన ఎరువులు వాడాలి. వర్షాకాలం ఆరంభ సమయంలో కొమ్మ కత్తిరింపులు చేసి, పచ్చి రొట్టెలు కూడా వేసి కలియదున్నాలి. నూతన రకాల సాగుతో పాటు, మల్చింగ్, బిందు సేద్యం, పర్టిగేషన్, అధిక సాంద్రతల మొక్కలు నాటడం లాంటి పలు పద్ధతులు పాటించాలి. మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, దశేరి, ఆమ్రపాలి, ఆల్ఫన్సో, గులాబీ, తెల్ల గులాబి, నీలం, పునాస తదితర నీ సాగు చేయాలన్నారు.ఈ సందర్శనలో అధికారి వెంట రైతు బొల్లు అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ లు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌కి డిమాండ్‌తో కూడిన వినతి పత్రం అందవేత

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



'ధర్మ సమాజ్ పార్టీ' 'సూర్యాపేట జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన – జేఏసీ లు, ఉమ్మడి ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. భారతదేశ సమస్తాన్ని... అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ 'భారత రాజ్యాంగం'. ఇది అందరికీ తెలిసిన విషయమే. అందుకని భారత గణతంత్ర దినోత్సవం – భారత రాజ్యాంగ అమలు దినం ఐన.. రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న 1. జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, 2. దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలి. 3. ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో... భారత రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ గా చదివించాలని జేసీ, కలెక్టర్ గారికి విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. తప్పకుండా పైన కోరిన విధంగా తగు ఏర్పాట్లు చేయడానికి, ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని జేసీ కలెక్టర్‌కి "డిమాండ్ వినతి పత్రం" అందించినారు. 3 డిమాండ్ల అమలు చేయాలని డిమాండ్ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా కో యూనివర్స్ విజయరామరాజు నిరంజన్ యాదవ్ ఎంజేయస్ జిల్లా నాయకులు భాస్కర్, వెంకటరమణ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
24-01-2025


## ఉబర్,ఓలాకు కేంద్రం నోటీసులు..




ఉబర్, ఓలా వంటి యాప్‌లు ఒకే దూరానికి ఆండ్రాయిడ్‌లో ఒక ఛార్జీని, ఆపిల్ ప్లాట్‌ఫామ్‌లో వేరే ఛార్జీని వసూలు చేస్తుండటంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈమేరకు పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సీసీపీఎ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఛార్జీల వసూలు, అందుకు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో కోరింది. వివక్షతకు సంబంధించి ఆందోళనల్ని పరిష్కరించాలని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసిన వారితో పోలిస్తే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడుతుందా ? ఐఫోన్ వినియోగదారులను ధనికులుగా చూస్తూ కంపెనీలు కంపెనీలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయా? చాలా కాలంగా వినియోగదారుల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఈ ధరల్ని వేర్వేరు మొబైళ్లలో పోలుస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. అంతేకాదు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన పరిశీలన లోనూ ఈ విషయం వెల్లడైంది. చెన్నై లోని మూడు రూట్లలో ఈ సంస్థ ప్రతినిధులు ఆండ్రాయిడ్, ఐఫోన్‌ల నుంచి ఒకే సమయంలో క్యాబ్‌లు బుక్ చేశారు. మూడు రూట్ల లోనూ ఆండ్రాయిడ్ నుంచి బుక్ చేసిన వారి కంటే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడింది. మదిపక్కం నుంచి వెలచెరి పియోనిక్స్ మాల్‌కు ఆండ్రాయిడ్ నుంచి క్యాబ్ బుక్ చేస్తే రూ.195 పడగా, ఐఫోన్ నుంచి బుక్ చేసిన వ్యక్తికి రూ.260 పడింది. టీనగర్ నుంచి ఎగ్మోర్‌కు ఆండ్రాయిడ్ యూజర్‌కు రూ.180 పడగా, ఐఫోన్ యూజర్‌కు రూ.344 పడింది. అవది నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు ఆండ్రాయిడ్‌లో రూ. 961 పడగా, ఐఫోన్‌లో రూ. 1010 పడింది. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఆన్‌లైన్,గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ వల్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మోసపూరితమైన యాప్ లలో అత్యాశకు పోయి డబ్బులు పెట్టి మోసపోవద్దు.
- సైబర్ నేరాల పట్ల సర్కిల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



ఆన్‌లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు.కొన్ని గంటల్లో,ఒక రోజులోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఎర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు,మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్గా జాయిన్ అయ్యి వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీతో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారు అని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు. చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతారని భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు, ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..

### తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



నూతనకల్
మండలం మిర్యాల గ్రామంలో జరిగిన గ్రామసభ పాల్గొని వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.కాంగ్రెస్ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఏపీవో శ్రీరాములు, ఆర్ఐ గారు సీసీ ముత్తయ్య,కార్యదర్శి రమేష్, ఏఈఓ భవ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, కనకటి పల్ల వెంకన్న, గుణగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, కోటి రెడ్డి,అనంతుల మధు,మరికంటి అశోక్,అంగన్వాడి సిబ్బంది గ్రామ సిబ్బంది, ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాయి ఎడ్యుకేషనల్ హెల్త్ కేర్ ట్రస్ట్ హైదరాబాదు వారిచే జిమ్ సెంటర్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి
మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఈ మధ్యకాలంలో రెడ్ క్రాస్ సంస్థ తుంగతుర్తి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఎక్సర్సైజ్ కోసం శరీర దాడిథం కోసం జీమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాల హెచ్ఎం ఈరోజు హైదరాబాదు నుండి సాయి ఎడ్యుకేషనల్ హెల్త్ కేర్ ట్రస్ట్ వారు మా పాఠశాలలో విద్యార్థులు ఎక్సర్సైజ్ చేసుకోవడానికి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది కావున గ్రామంలోని విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో జిమ్ సెంటర్ ను వాడుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. కావున పట్టణంలోని విద్యా ర్థులు యువకులు వినియోగించుకోగలరని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో రామగుండం ఎస్‌టిఓ



ఓ రిటైర్డు ఉపాధ్యాయుని వద్ద నుంచి పెన్షన్ మంజూరుకు సంబంధించి లంచం తీసుకుంటుండగా రామగుండం సబ్ ట్రెజరీ ఆఫీసర్ (ఎస్‌టిఓ), ఆఫీస్ సబార్డినేట్‌లను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే రిటైర్డు ఉపాధ్యాయుడు కన్నూరి ఆనందరావుకు సంబంధించి పెన్షన్ మంజూరు చేయడం కోసం ఎస్‌టిఓ ఏకుల మహేశ్వర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ రెడ్డవేణి పవన్‌లు 10వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో రిటైర్డు ఉపాధ్యాయుడు ఆనందరావు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. గురువారం రిటైర్డు టీచర్ ఆనందరావు నుంచి ఎస్‌టిఓ మహేశ్వర్, సబార్డినేట్ పవన్‌లు లంచం తీసుకుంటుండగా, ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం పట్టుబడ్డ వారికి కెమికల్ టెస్ట్ నిర్వహించారు. వీరిని కరీంనగర్ ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరు పరుచనున్నారు.

## రైతన్నలు, చేనేతన్నలకు పెద్దపీట వేసి ఆదుకోవడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

- అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ ప్రతికార చర్యలకు పాల్పడుతుంది
- రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినందుకే బిఆర్ఎస్ రైతు దీక్షలా??
- భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మాణానికి 4.5 కోట్లు మంజూరు చేస్తా
- చేనేత వృత్తులకు 400 కోట్లు త్రిఫ్ట్ పథకం కింద మంజూరు ప్రారంభం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు విధ్వంసకర పాలన సాగించిది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హ్యాండ్లూ మరియు చేనేత టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం మార్కెట్ కమిటీ పెద్దగంజ్ ప్రాంగణంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు గా ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వారి ప్రమాణస్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెటింగ్ అధికారిని సబిత, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ క్యాడర్ నినాదాలు ఇస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. కోలాట బృందాలు, బోనాలు ఎత్తిన మహిళలు, లంబాడ గిరిజన నృత్యాలు, డప్పు వాయిద్యాలుతో ఘనంగా వాహనంపై వస్తున్న మంత్రివర్యులకు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు ఘనంగా గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1983 నుండి యాదాద్రి భువనగిరి జిల్లా తనకు అనుబంధం ఉందని, భువనగిరి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధికి కృషిచేయడం నా బాధ్యతగా భావిస్తున్నానని వెల్లడించారు. తదనంతరం ఆయన భావోద్వేయంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత దశాబ్దం పాటు విధ్వంసకర పాలన కొనసాగించిన కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేని అసమర్థ కెసిఆర్ ప్రభుత్వం అని దేవా చేశారు. తమ ప్రభుత్వ చేపట్టుతున్నా ప్రజా సంక్షేమ పథకాలను విమర్శించే హక్కు వారికి లేదని తీవ్రంగా విమర్శించారు. తమ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా, అన్నదాతలకు సన్నాలకు 500 బోనస్ ఇచ్చినందుకు బిఆర్ఎస్ పార్టీ రైతు దీక్షలు చేపడుతుందా అని ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. బిఆర్ఎస్ చేపట్టబోయే రైతు దీక్షలలో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులకు నిలదీయాలని పిలుపునిచ్చారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలను సశ్యశామలం చేసే ఎమ్మెల్యేలు ఈ నియోజకవర్గాల ప్రజలకు దొరకడం అదృష్టమని మంత్రి అన్నారు. నిరంతరం ప్రజలల్లో ఉండి కష్టపడే ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు బీర్ల అయిలయ్య లు అని కితాబిచ్చారు.
భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలను అభివృద్ధి చేసే భాధ్యత తనదని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేయని రుణమాఫీని తమ ప్రభుత్వం అమలు చేసి చూపించిందని మంత్రి తుమ్మల అన్నారు. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసేందుకు, సియం రేవంత్ రెడ్డి తన బుజాలపై వేసుకున్నారని అన్నారు.



ఎన్ని కష్టాలున్న రైతన్నలను, నేతన్నలను తమ ప్రభుత్వం మరవదని అన్నారు. విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రైతులు విక్రయించిన వడ్లకు 3రోజుల్లో డబ్బులను వారి కాతాల్లో జమ చేసామని తెలిపారు జనవరి 26 వ తారీకున రైతు భరోసా ఎకరాకు రూ.6వేలు సియం రేవంత్‌రెడ్డి ఇవ్వనున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వనందున సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వనున్నదని తెలిపారు. టీఆరెస్ పార్టీ నాయకులకు తెలంగాణ సస్యశ్యామలం అవ్వడం వారికి ఇష్టం లేదని మహిళలలు సంతోశంగా ఉండడం ఇష్టం లేదని రైతులు సంతోషంగా ఉండ డం ఇష్టం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు తదితరులున్నారు.

## మావోల భారీ డంప్ స్వాధీనం

- చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో బయటపడిన భారీ ఆయుధాగారం
- 21ఐఇడిలు, భారీ సంఖ్యలో బ్యారెల్ గ్రెనెడ్ లాంచర్లు,
- పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, తుపాకీ తయారీ పరికరాలు స్వాధీనం



సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని సూక్మా జిల్లాలో గురువారం 203 కోబ్రా బెటాలియన్, సిఆర్పిఎఫ్ 131 మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. సుక్మా జిల్లాలోని మెటగుడెం, ద్యూలర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో గణనీయమైన పేలుడు పదార్థాలు, ఆయుధాల తయారీ పరికరాలను విజయవంతంగా కనుగొన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి గురించి నిఘా వర్గాల సమాచారం మేరకు 203 కోబ్రాకు చెందిన 5 బృందాలు, 131 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్‌కి చెందిన ఏ, డి కంపెనీలతో కలిసి విస్తృతమైన శోధన ఆపరేషన్ నిర్వహించాయి. మెటగూడెం గ్రామం నుండి 1.5 కిలోమీటర్ల దూరంలో ఒక గుహ దాక్కునే ప్రదేశాన్ని కనుగొంది. ఆ గుహ నుండి స్వాధీనం చేసుకున్న ఆయుధశాలలో సబ్బు కేసులలో ప్యాక్ చేయబడిన 21 ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడి),లు బహుళ బారెల్ గ్రెనేడ్ లాంచర్ (బిజిఎల్) బాంబులు, ఒక జనరేటర్ సెట్, లాత్ మెషిన్ ఉపకరణాలు, గణనీయమైన పరిమాణంలో పేలుడు తయారీ పదార్థాలు, తుపాకీ తయారీ పరికరాలు, వైద్య సామగ్రి ఉన్నాయి. ఇంత పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద ఎదురుదెబ్బ అని సీనియర్ భద్రతా అధికారి అన్నారు. 203 కోబ్రా నుండి ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌లు, బాంబు గుర్తింపు బృందాలు దాచిన ఈ వస్తువులను గుర్తించడంలో కీలక పాత్ర పోషించాయని అధికారి తెలిపారు. ఈ ప్రాంతంలో బయటపడిన ఈ సామాగ్రి ద్వారా ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను (ఎఫ్‌ఓబి) లక్ష్యంగా చేసుకునేందుకు మావోయిస్టులు కుట్ర పన్నారని భద్రత బలగాలు భావిస్తున్నాయి.

### 50 కిలోల ఐఈడిని గుర్తించి పేల్చిన భద్రత బలగాలు

బీజాపూర్ జిల్లా భాసగుడ ఆవుపల్లి మధ్యలో రాష్ట్రీయ రహదారిపై మావోయిస్టుల అమర్చిన 50 కిలోల ఐఈడిను భద్రతా బలగాలు గుర్తించి పేల్చివేయటంతో పెను ప్రమాదం తప్పింది.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

TIMES OF VARTHA (24-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/24/2025 6:25 AM Page 9



# రాష్ట్రంలో ప్రజా పాలన

- సోషల్ మీడియాది విపత్కర ధోరణి
- ప్రజలకు రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం తగదు
- సంకుచితంగా ఆలోచించడం మానేయండి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల భుక్తిట గ్రామ గ్రామాన తీసుకొని వెళ్తుంటే ఓర్వలేని బి.ఆర్.ఎస్ సంకుచితంగా ఆలోచిస్తున్నదని కానీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారు తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికైనా ,రాష్ట్రానికైన శ్రీరామ రక్ష అని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ..రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు మద్యం సేవించి గొడవలను సృష్టిస్తున్నారని ఆరోపించారు.ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు భువనగిరి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదవులను బాధ్యతతో నిర్వర్తించి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ



బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నూతన పాలకవర్గ సభ్యులు, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పదేండ్లుగా చేయని అభివృద్ధిని మేము చేస్తున్నాం.. కాంగ్రెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మీరు పదేండ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉండి చేయని అభివృద్ధిని మేము చేసి చూపిస్తున్నామని ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు.గురువారం మూడోరోజు ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో కొనసాగిన గ్రామ సభలో గందరగోళం నెలకొంది. సభ ప్రారంభంలోనే కాంగ్రెస్,బిఆరెస్ పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు సైతం మంజూరు చేయలేదని విమర్శించారు.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అందరికి అమలు చేయడం లేదని, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకే వచ్చాయని ఆరోపించారు. పోలీసులు ఇరు పార్టీల నాయకులకు సముదాయించడంతో గొడవ సద్దుమనిగింది.అనంతరం ఆయా పథకాలకు సంబందించిన లబ్దిదారుల వివరాలు చదివి వినిపించారు.ఎవరైనా పేదలు లిస్ట్ లో రానియెడల తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

## ఆరురోజులైనా.. ఆధారాల్లేవు

(మొదటి పేజీ తరువాయి)..



కనుగొనడం తదితర కీలకమైన శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టిసారించారు. అయితే నిందితుడు పోలీసుల విచారణలో చెప్పినట్లుగా కాకుండా స్వీయ విచారణలో ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. నేరపూరిత ఉద్దేశ్యంతో తాను పాల్పడిన కిరాతకానికి సంబంధించి గురుమూర్తి వెల్లడిస్తున్న వివరాలను పదేపదే మారుస్తూ పొంతనలేని సమాధానాలు చెప్తుండడంతో కేసును ఛేదించడం పోలీసులకు పెద్ద సమస్యగా మారింది. ఒక వేళా హత్య జరిగితే ఒకడే చేశాడ లేదా వేరే వ్యక్తులు గురుమూర్తికి సహకరించారా ఎందుకు చేశాడు? అన్న విషయాలపై పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

### ఈ ప్రశ్నలకు సమాధానాలు ఏవి?

ఈనెల 18వ తేదీన గురుమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగానే వెంకట మాధవి తనతో గొడవపడి ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోవడం వాస్తవమే అయితే ఆమె ఇంట్లో నుండి బయటకు వెళ్లిన దృశ్యాలు సిసికెమోరాల్లో ఎందుకు రికార్డు కాలేదు..?,వెంకట మాధవిని హత్య చేసిన కత్తిని,ఆమె శరీర భాగాలను ముక్కలుగా కోసేందుకు ఉపయోగించిన రంపాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారా? వెంకట మాధవి ఎముకలను పొడిచేసేందుకు గురుమూర్తి ఉపయోగించిన రోకలి,రోకలి బండ ఏమైనట్లు..?,కేవలం రెండు రోజుల వ్యవధిలోనే ముక్కలుగా కోసిన మనిషి శరీరాన్ని తాను నివసిస్తున్న ఇంట్లోనే ఎండపెట్టి పొడిచేయడం సాధ్యమేనా..?,ఈనెల 13వ తరువాత గురుమూర్తి ఇంట్లో కనిపిచకుండా పోయిన వస్తువులు ఎక్కడ..?,వెంకట మాధవిని అత్యంత కిరాతకంగా హత్యచేసి,శరీర భాగాలను ముక్కలుగా నరికి,ప్రెషర్ కుక్కర్ ఉడికించి,ఎముకలను పొడిచేసి,చెరువులో పడివేయడంలో గురుమూర్తికి ఎవరైనా సహాయం చేశారా..?అన్న ప్రశ్నలు అంతుచిక్కకుండా ఉన్నాయి. గురుమూర్తి ఇంట్లో మద్యంసీసా లభ్యం కావడంతో మద్యం మత్తులో వెంకట మాధవిని హత్య చేశాడా అన్న అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

### విచారణలో పోలీసులకు చుక్కలు చూపిస్తున్న గురుమూర్తి

విచారణ క్రమంలో గురుమూర్తి పోలీసులకు చుక్కలు చూపిస్తున్నాడన్న వార్తలు వెలువడుతున్నాయి. అత్త,మామలతో కలిసి తానే స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తన భార్య కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేస్తే తననే అరెస్టు చేస్తారా అంటూ పోలీసులను గురుమూర్తి ఎదురు ప్రశ్నిస్తున్నాడని,ఈ వ్యవహారంపై తాను కోర్టుకు వెళ్తానని పోలీసులనే గురుమూర్తి బెదిరిస్తున్నట్లు సమాచారం.కాగా గతంలో సైన్యంలో పనిచేయడంతో నేరాలకు పాల్పడితే ఏవిధంగా తప్పించుకోవాలన్న అంశంపై అవగాహన ఉన్న గురుమూర్తి తన భార్య హత్యకు సంబంధించిన ఆధారాలను పోలీసులకు దొరకకుండా జాగ్రత్త పడ్డాడని పలువురు భావిస్తున్నారు.ఏదిఏమైనప్పటికీ వెంకట మాధవి హత్యకేసులో ఆధారాలను సేకరించడంలో పోలీసులు ఇప్పటికే తీవ్ర జాప్యం చేశారని,సాధ్యం అయినంత త్వరగా పోలీసులు తగిన ఆధారాలను సేకరించి అత్యంత కిరాతకానికి పాల్పడ్డ భర్త గురుమూర్తికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్న భావన మాత్రం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

### సైంటిఫిక్‌గా విచారణ చేస్తున్నాం: ఎల్‌బి నగర్ డిసిపి ప్రవీణ్ కుమార్

వెంకట మాధవి హత్య కేసును సైంటిఫిక్‌గా విచారణ చేస్తున్నామని ఎల్‌బి నగర్ డిసిపి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని, ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. ప్రస్థుతానికి మాధవి మిస్సింగ్ కేసుగానే భావిస్తున్నామని, మేరకు భర్తే హత్య చేసిఉంటాడనే కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తుండడంతో ఆ కోణంలో విచారణ చేస్తున్నామని తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్యానాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూర్ మండలం గ్రామానికి చెందిన గాడి పెల్లి లక్ష్మీనారాయణ మృతి చెందగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గురువారం చిన్న గూడూరు గ్రామంలోని వారి నివాసం చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు చిత్తనూరి శ్రీనివాస్ గాడి పెల్లి శ్రీహరి శ్రీరాములు కర్రిదారా సింగ్ గాడి పెల్లి సామయ్య. తదితరులు ఉన్నారు.

# లాస్ ఏంజెలెస్‌లో మళ్లీ మొదలైన కార్చిచ్చు

అమెరికా లోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా శాంతించడం లేదు. దీనికి తోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలు చెలరేగాయి. కాస్టాయిక్ లేక్ సమీపం లోని బుధవారం ఉదయం నుంచి కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధి లోనే 8 వేలకు పైగా ఎకరాలకు వ్యాపించినట్టు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిమీ దూరం లోనే ఈ ప్రాంతం ఉంది. దీనికి తోడు దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. తాజా కార్చిచ్చుతో దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# సిఎంఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తాం..
- వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల కిరాయిలను మినహాయించండి
- 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే గోదాముల నిర్మించండి
- యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ అసోసియేషన్ పసుపనూరి నాగభూషణం
- జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం



రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకు వినతి పత్రం అందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌర చైర్మన్, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

వచ్చే సీజన్లో ఆరుగాలం కష్టపడి రైతుల పండించిన ధాన్యాలను కొనుగోలు చేసేందుకు రైస్ మిల్లర్‌లు సిద్ధంగా ఉన్నారని యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ పసుపు నూరి నాగభూషణం, జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం, ఉపాధ్యక్షులు నూనె వెంకటేశం, జిల్లా రమణలు రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావుకు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి వైశ్య మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిల్లర్స్ అసోసియేషన్ అందజేసిన వినోద్ పత్రానికి అందుకున్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంకు రైస్ మిల్లర్స్ చెల్లిస్తున్న అద్దె మినహాయింపు విషయంపై ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం క్లస్టర్ బిల్లింగ్ కోసం కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కోసం ఐదు లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. సహజంగా క్లస్టర్ మిల్లింగ్ కోసం కొనుగోలు చేస్తున్న ధాన్యాలను నిల్వ చేసేందుకు రైస్ మిల్లర్లలో స్థలం లేకపోవడంతో ఆరుబయట ధాన్యం స్టాక్ పై ప్లాస్టిక్ కవర్లను కప్పి ఉంచాల్సి వస్తుందని వారు వ్యవసాయ శాఖ మంత్రితో విన్నవించారు. తినే పద్యంలో సంబంధిత సివిల్ సప్లై అధికారుల అనుమతులతో ఆరు బయట ధాన్యం నిల్వలను ఉంచాల్సి వస్తుందని మంత్రితో మిల్లర్స్ వివరించారు. అంతేగాక ట్రస్ట్ మిల్లింగ్ ధాన్యం అధికంగా రావడంతో ధాన్యం మిల్లింగ్ చేసి బియ్యం ఎగుమతి చేయడంలో మిల్లర్స్ వ్యయ ప్రయాసలకు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. అంతేగాక ప్రభుత్వానికి పెట్టాల్సిన బియ్యం చేసేందుకు జాప్యం జరుగుతుందని మంత్రితో విన్నవించారు. ఈ కారణంతో తమ మిల్లులో ధాన్యం నిల్వలను ఉంచుకొని స్థలం లేక మార్కెట్ కమిటీ గోదాములలో నిలువ చేసేందుకు తాము గోదాం కిరాయి కట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. 2019-20 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు క్లస్టర్ మిల్లి ధాన్యం నిల్వ చేయుటకు కిరాయిలను మినహాయింపు కలిగించే వారిని తెలిపారు. ఈ మేరకు రైతుల స్థితిగతులను తెలిసిన మంత్రివర్యులు మీరు ప్రభుత్వ కి పెట్టాల్సిన ధాన్యం నిల్వలు చేసేందుకు మార్కెట్ కమిటీ గోదాములలో నిల్వ చేసేందుకు అనుమతించాలని వారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని ఖచ్చితంగా ఒక నిర్ణయానికి త్వరలో ప్రకటిస్తానని మంత్రి మిల్లర్లకు హామీ ఇచ్చారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటి గోడౌన్ల కిరాయిలు మినహాయింపు ఇవ్వండి..

రాష్ట్ర ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ దాన్యం నిల్వ, మిల్లింగ్ చేయుటకు మాయొక్క జిల్లా రైస్ మిల్లందరమూ పూర్తి సహాయ సహకారాలు అందించుచున్నాము. కస్టమ్ మిల్లింగ్ దాన్యం నిల్వ చేయుటకు మావద్ద తగిన స్థలము లేకపోవుట వలన మేము ప్రభుత్వం వారి అనుమతితో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములను కిరాయకు తీసుకొని అట్టి గోదాముల్లో దాన్యం నిల్వ చేసుకుంటున్నాము. కస్టమ్ మిల్లింగ్ దాన్యం అధికముగా రావడం వలన దాన్యం మిల్లింగ్ చేసి బియ్యం ఎగుమతి చేయడములో కొంత జాప్యం కారణంగా దాన్యం గోదాముల్లో ఎక్కువ కాలము నిల్వ చేయవలసి వచ్చుచున్నది. తద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు కిరాయి నిమిత్తం నోటీసులు జారీ చేయుచున్నారు. మేము అట్టి గోదాములను కేవలం కస్టమ్ మిల్లింగ్ దాన్యం మాత్రమే నిల్వ చేయుటకు ఉపయోగించుచున్నాము. మాకు గతములో కూడా కస్టమ్ మిల్లింగ్ దాన్యం నిల్వ చేయుటకు 2019-20 వరకు గోదాముల యొక్క కిరాయలు మినహాయింపు ఇచినారు. కావున మేము తమరికి చేయు మనవి ఏమనగా గతములో మాదిరిగా మాకు 2021 నుండి ఇప్పటి వరకు కస్టమ్ మిల్లింగ్ దాన్యం నిల్వ చేసినందుకు గాను వ్యవసాయ మార్కెట్ కమిటి గోడౌన్ల కిరాయిలు మినహాయింపు ఇవ్వగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999